తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
27.01.2025 | పేజీలు : 08

## ప్రజల అభివృద్ధి, సంక్షేమ కోసమే పథకాలు



కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి
ఘనంగా 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**కరీంనగర్ బ్యూరో 26 (జనంసాక్షి) :** ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే ప్రభుత్వ పథకాలు ఉన్నాయని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రచించిన భారత రాజ్యాంగం 26 జనవరి 1950న అమలులోకి వచ్చింది. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన అమరవీరులకు, రాజ్యాంగ వేత్తలకు, ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను. అన్నం పెట్టె రైతన్నను ఆదుకొనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా సహాయాన్ని ఎక రాకు 12 వేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం అందిస్తుంది. వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయాన్ని నేటి నుంచి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్ల ప్రక్రియ పూర్తి అయిందని మన జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం, కార్డులలో మార్పులూ చేర్పుల కోసం సుమారు 40 వేల మంది ధరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ దరఖా స్తులను అధికారులు పారదర్శకంగా పరిశీలించి నూతన రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుం దని జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించగా జిల్లాలో దాదాపు 2 లక్షల 10 వేల మంది ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ ఆడబిడ్డలు రాష్ట్ర నలుమూలలకు ఎక్కడి నుంచి ఎక్కడి కైనా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. జిల్లాలో 9 డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు 3 కోట్ల 14 లక్షల 82 వేల మంది మహిళలు

మిగతా 2లో..

## అర్హులందరికీ ప్రభుత్వపథకాలు

### కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
### 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి(జనంసాక్షి):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పతాకావిష్కరణ చేశారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయంలో పతాకావిష్కరణ గావించినారు. అనంతరం కలెక్టరేట్ లో జరిగిన వేడుకలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , ఎస్పీ సింధు శర్మ, లు పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పతాకావిష్కరణ చేశారు. అనంతరం జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ సందేశం. అనంతరం రాజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాన్సువాడ బి.సి.హాస్టల్ విద్యార్థినిలచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఆ తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు జ్ఞాపికలను కలెక్టర్ అందజేశారు. సి.ఏం.కప్ క్రీడోత్సవాల నిర్వహణ కోసం విరాళాలు అందించిన సఫల ఫార్మా ఇండస్ట్రీస్ ఏం.డి. పైడి ఎల్లారెడ్డి, గాయత్రి షుగర్స్ ఏం.డి. వేంకటేశ్వర రావు లను సత్కరించారు. అనంతరం సి.ఏం. కప్ క్రీడల్లో విజేతలకు బహుమతి ప్రదానం, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి,అసిస్టెంట్ ఎస్.పి. చైతన్య రెడ్డి, జిల్లా అటవీ అధికారిణి నిఖిత, అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, అధికారులు, పలు శాఖల ఉద్యోగులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత, క్రమశిక్షణతో సమర్థవంతంగా పనిచేయాలి



### పోలీస్ కమిషనరేట్‌లో జెండాను ఆవిష్కరించిన సీపీ శ్రీనివాస్..

**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాను రామ గుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మన రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో స్వేచ్ఛ స్వాతంత్రాలతో అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామన్నారు.ప్రతి భారతీయుడి హృదయాల్లో ఒక ప్రత్యేకమైన దినమన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన అతిపెద్ద భారత రాజ్యాంగం స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సౌభ్రాతృత్వం, దేశభక్తి ఆకాంక్షలను,న్యాయం,స్వేచ్ఛ సమానత్వం,సౌభ్రాతృత్వ సూత్రాలకు సజీవ నిదర్శనమన్నారు.కులమత, లింగ బేధాలు లేకుండా ప్రతి పౌరునికి సమాన హక్కులు, అవకాశాలు ఉండేలాగా సమాజాన్ని నిర్దేశించిన రోజు అన్నారు.

మిగతా 2లో..

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగరవేవేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
### ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చొప్పదండి, జనవరి 26 (జనంసాక్షి):** చొప్పదండి మండలం లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు ,నవోదయ విద్యాలయం లో ప్రిన్సిపాల్ మంగతాయారు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి లు జాతీయ జెండాను ఎగరవేశారు.పోలీస్ స్టేషన్లో సీఐ ప్రకాష్ గౌడ్, ఎస్సై అనూషలు జాతీయ జెండా ఎగరవేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆయా పార్టీల మండల. పట్టణ శాఖ అధ్యక్షులు జాతీయ జెండా ఎగరవేశారు. .ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు ,ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగరవేయగా, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో



పంచాయతీ కార్యదర్శులు జెండా ఎగరవేశారు.

**లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేత**

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి మండలం చిట్యాల పల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్హులైన లబ్ధిదారులకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలసి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్

మిగతా 2లో..

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వపనితీరు



### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,జనవరి 26(జనంసాక్షి):** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారి వంటి నాలుగు ప్రజా ఉపయోగ కరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధి దారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమల వుతుందని, ఎవరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు.రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని బలంగా విశ్వసించే ప్రజా ప్రభుత్వం జిల్లాలో 58 వేల 896 మంది రైతులకు 446 కోట్ల 54 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసిందని, 26 వేల 652 మంది రైతుల నుంచి 2 లక్షల 29 వేల క్వింటాళ్ల కు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 85 కోట్ల 33 లక్షల రూపాయలు బోనస్ అందించిందని, భారీ వర్షల వల్ల దెబ్బతిన్న 108 ఎకరాల 36 గుంటల భూమి కి సంబంధించి రైతులకు 10 లక్షల 89 వేల పరిహారం అందించామని, కోటి 31 లక్షల రూపాయల సబ్సిడీ విడుదల చేసి జిల్లాలో 2866 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేశామని అన్నారు.గ్రామ సభల ద్వారా ప్రాథమికంగా 13 వేల 638 మందిని ఇంది రమ్మ ఆత్మీయ భరోసా కు, 12 వేల 705 నిరుపేద కుటుంబాలను నూతన రేషన్ కార్డు

మిగతా 2లో..



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా వ్యవసాయ అధికారి అబ్జల్ బేగం**

ఎల్లారెడ్డిపేట, జనవరి 26, (జనంసాక్షి) : ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి, మండల స్పెసల్ అధికారి అబ్జల్ బేగం అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం గ్రామంలో ప్రజాపాలన లబ్దిదారుల గ్రామ సభలో జిల్లా వ్యవసాయ అధికారి అబ్జల్ బేగం పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమావేశంలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఆత్మీయ బరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరైన పట్టాలను అందించారు. మార్కెట్ కమిటి చైర్ పర్సన్ సాబేర బేగం, ఎంపిడివో సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, ఎల్లారెడ్డిపేట పంచాయతీ ఈవో ప్రవీణ్ నాయకులు దొమ్మాటి నర్సయ్య, షేక్ గౌస్, సద్ది లక్మారెడ్డి, గుండాడి రాంరెడ్డి, సూడిది రాజేం దర్, బానోతు రాజునాయక్, భాస్కర్, శ్రీనివాస్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## అర్హులు ఎవరు నిరాశ పడవద్దు

**- ఎమ్మెల్యే చేతుల మీదుగా పథకాలకు శ్రీకారం.**



పిట్లం,జనవరి26,(జనంసాక్షి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్ళు,ఆహార భద్రత(రేషన్ కార్డ్),ఇందిరమ్మ,ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతరావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి,సంక్షేమ పథకాల కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. హాస్నాపూర్ గ్రామంలో 375మంది రైతులకు రైతు భరోసా,37మందికి రేషన్ కార్డ్ బదిలీలు,కొత్త రేషన్ కార్డులు 10మందికి,12 ఆత్మీయ భరోసా పథకం,177మందికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతరావ్ చేతుల మీదుగా పత్రాలు అందచేసినట్లు మండల తహసిల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొనారు.

## రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన పాలక వర్గం ఏకగ్రీవ ఎన్నిక







రాయికల్ జనవరి26 (జనంసాక్షి): రాయికల్ మండల ప్రెస్ క్లబ్ నూతన పాలక వర్గం రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు గా వాసరి రవి,ప్రధాన కార్యదర్శి గా కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారిగా మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్, నాగిరెడ్డి రఘుపతి,సంయుక్త కార్యదర్శి గంగాధర్ సురేష్, సాంస్కృతిక కార్యదర్శిగా ఏద్దండి ముత్యపు రాజు,నిజనిర్ధారణ కమిటీ సభ్యులుగా సింగిడి శంకర్, నాగమల్ల శ్రీకర్,పటేల్ నరేందర్ రెడ్డి ,గుగ్రాల వేణు,ఎండి ముజాఫర్,బోంగోని శ్రీనివాస్, బొమ్మ కంటి వెంకటరమణ, సయ్యద్ రసూల్,ఎనుగంటి రవి, కార్యవర్గ సభ్యులుగా కళ్లెం శ్రీనివాస్,అనుపురం లింబాద్రిగౌడ్, ఇమ్మడి విజయ్ కుమార్,బొమ్మకంటి నాగరాజు, ఉరుమడ్ల సంజీవ్ నూతన పాలక వర్గం సభ్యులను వివిధ పార్టీల నాయకులు,అధికారులు అభినందించారు.

# ప్రజల ఆశయాలను నిలబెట్టే సంకల్పంతో ప్రభుత్వం

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి)**



రాష్ట్ర ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలు కార్యక్రమం మానకొండూరు మండలంలోని ముంజంపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పథకాలను ప్రారంభించి, లబ్ధిదారులకు ప్రథమ విడత అనుబంధాలను అందజేశారు. గ్రామస్థుల సమక్షంలో పతాక శ్రేణిలో ప్రారంభమైన ఈ కార్యక్రమం గ్రామ , మండలం అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం ప్రజల ఆశయాలను నిలబెట్టే సంకల్పంతో పని చేస్తున్నదన్నారు. “ఇది మీ అందరి ప్రభుత్వం మీ విశ్వాసంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోంది. సంక్షేమమే మా ధ్యేయం, అభివృద్ధి మా లక్ష్యం” అని ఆయన అన్నారు. కొత్త రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లకు, పథకాల లబ్ధిదారులకు ఆర్థిక సహాయాల వితరణ వంటి కార్యక్రమాలను ఈ నాలుగు పథకాల కింద అమలులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ , డీఆర్డీఏ పీడీ శ్రీధర్, మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంద్ర చారి, ఎమ్మార్వో రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో కిరణ్, వ్యవసాయాధికారి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రతిష్టాత్మక నాలుగు పథకాలు అమలు

**కొండాపూర్ లో ప్రారంభించిన కేకే మహేందర్ రెడ్డి**

**ముస్తాబాద్ (జనంసాక్షి):**అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మండలం కొండాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేకే మహేందర్ రెడ్డి హాజరై లబ్దిదారులకు అందజేశాం ఇందిరమ్మ ఇల్లు ఇల్లు రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారి కె లత, తాసిల్దార్ ఆర్ సురేష్, మండల అభివృద్ధి అధికారి బి బీరయ్య, వ్యవసాయ అధికారి అనూష, కొండాపూర్ పంచాయతి కార్యదర్శి రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య, కొండం రాజిరెడ్డి, దేవి రెడ్డి, క్యారం రాజు, డైరెక్టర్ రాజిరెడ్డి, గజ్జల రాజు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, భూమేష్ రెడ్డి, సురేందర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లాప్ టాప్ బహుకరణ

మల్లాపూర్ (జనంసాక్షి): మండలంలోని సాతారం గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సాతారం చెందిన జక్కుల రాజ్ కుమార్ ఎన్ఆర్ఐ వారి యొక్క తల్లిదండ్రుల అయినా జక్కుల భాగ్యలక్ష్మి నాగరాజు దంపతుల చేతుల మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాతారంనకు లాప్టాప్ బహుకరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీహరి , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొడ్డు సుమలత , బేతి జగన్, పోతర్ల ప్రవీణ్, శ్రీనివాస్, వీడిసి చైర్మన్ శ్రీనివాస్ , జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## విద్యార్థులకు బహుమతుల ప్రదానం

మంథని, (జనంసాక్షి) :
రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వర్గీయ శ్రీపాదరావు స్మారకర్థం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సుందిల్ల సురేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం ట్రాఫిక్ ఏసిపి జాని నరసింహులు, ట్రాఫిక్ సిఐ రాజేశ్వర రావు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులైన రామగిరి మండల కన్వీనర్ మహేశ్వరరావు,గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు, డైరెక్టర్ వీరాలక్ష్మి పాపిరెడ్డి, హాజరయ్యారు. ట్రాఫిక్ ఏసిపి జాని నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఎంతో గొప్పదని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఎంతో ఉన్నత చదువు చదివి విద్యను అభ్యసించి అనుభవం ఉన్నవారని ప్రవేట్ పాఠశాలలో లేని అనుభవమైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలకే సొంతమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు విజేందర్ రెడ్డి, యాదగిరి,సుందిళ్ల కృష్ణ,గుర్రం నరేష్,కుమార్, పోతరాజు గట్టయ్య, ముస్కుల నరేందర్ రెడ్డి,గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్, కోరకోప్పుల సత్యం గౌడ్,మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం అంబేద్కర్‌కు ఘన నివాళులు.

**గంగాధర. జనంసాక్షి:**గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు సామాజిక వేత్తలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు వ్రాసి దేశ ప్రజలకు అందించారని హక్కులు. స్వేచ్ఛ. సమానత్వం. కోసం రాజ్యాంగాన్ని రచించారని అలాంటి గొప్ప మహోన్నత వ్యక్తి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో తొందుర్తి చంద్రశేఖర్. పొత్తూరి సురేష్. మరియు పలువురు సామాజికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రిపబ్లిక్-డే దినోత్సవ వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**76వ రిపబ్లిక్-డే దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక శాసనసభ్యులు రాజ్‌ఠాగూర్ మక్కాన్‌సింగ్ హాజరై వారి చేతులమీదుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం మహనీయుల త్యాగ ఫలితం సందర్భంగా రాజ్యాంగం ద్వారా హక్కులను భారతీయులకు హక్కులను కల్పించిన రోజు అని బాబాసాహెబ్ అంబేద్కర్ ద్వారానే సాధ్యమైందని ఎమ్మెల్యే తెలిపారు. వారి ఆశయాలను ప్రతిపౌరుడు వారి అడుగుజాడల్లో నడవాలని జాతి నవనిర్మాణం కోసం పాటుపడాలని ముఖ్యంగా యువత ముందుకు ఉండాలని కోరారు. అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ నేడు ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్‌కార్డులు, రైతుభరోసా లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఎల్లప్పుడూ తోడ్పడాలని కోరారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో మేయర్ బంగి అనిల్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే..



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ ఠాకూర్ జాతీయ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఉన్నత స్థితికి చేర్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గణతంత్ర వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నగరపాలక సంస్థ పరిధి మున్సిపల్ కార్పొరేషన్ టి-జంక్షన్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆమంచ గౌతం జెండావిష్కరించారు. వేడుకలకు ముఖ్యఅతిథులుగా రాజగోపాల్‌రెడ్డి, రామారావు, దాసరి ఎల్లయ్య, పిల్లి రమేశ్,ఎం. నర్సింహారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ తల్లి వ్యవస్థాపక అధ్యక్షులు ఆమంచ గౌతం నలుగురిని ఎంపిక చేశారు. ఎన్. అజయ్, సీ. శ్రీనివాస్, వివేక్‌చరణ్, ఆరీఫ్‌ను ఎంపిక చేసి వారికి నగదు రూపంలో బహుమతులు అందించారు.
















# ఘనంగా గణతంత్ర వేడుకలు

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఊరూరా ఘనంగా వేడుకలు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గంభీరావుపేట మండలంతో పాటు వివిధ గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిట్లం మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు కామారెడ్డిలోతెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు ప్రిన్సిపల్ డాక్టర్. సి. శోభారాణి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాందీపని డిగ్రీలో ఘనంగా రిపబ్లిక్ డే సంబరాలు కళాశాల డైరెక్టర్ ఆర్. హరిస్మరణ్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు నిజంసాగర్ మండలంలోని గ్రామాల్లో గణతంత్ర దినోత్స వ సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేములవాడ గ్రామీణ మండలం రాజానగర్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి రాజు జెండాను ఆవిష్కరించారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలో పాటు అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రుద్రంగి మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. చిగురుమామిడి మండల వ్యాప్తంగా ప్రజలు పండుగ వాతావరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కాటేపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. జూలపల్లి గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీ లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జూలపల్లి తాజా మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింహ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేశారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా గోదావరిఖని భాస్కర్రావు భవన్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు స్థానిక కృష్ణవేణి విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథులు మంజుల-శ్రీనివాస్రెడ్డి ప్రారంభించారు ఆర్ఎఫ్సీఎల్ గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఎల్లారెడ్డిపేట మండలంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేములవాడ పట్టణంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నంది చౌరస్తా వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.















## పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి,జనవరి 26(జనంసాక్షి) :** గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి.ప్రెస్ క్లబ్ అద్యక్షులు చింతకింది చంద్రమొగిలి,ప్రదాన కార్యదర్శి నారాయణదాస్ అశోక్ లు మహనీయుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం అద్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుంచి అమల్లోకి వచ్చిందని,ఈ సందర్భంగా దేశంలో కుల,మతాలకు అతీతంగా అందరు జరుపుకునే జాతీయ పండగగా పేర్కొన్నారు.స్వతంత్ర సమరయోదుల త్యాగాలను,అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కృషిని,భారత రాజ్యాంగ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి బెజ్జంకి నరేష్,సీనియర్ జర్నలిస్టు బాలసాని వెంకటేశం,ఉపాద్యక్షులు యండీ.గౌస్ పాష,పోగుల విజయ్,వీరమల్ల విద్యాసాగర్ రావు,దొమ్మటి రాజేష్,ఆకుల రమేష్,ఆరెల్లి మల్లేష్,కృష్ణమూర్తి,కుమార్,కొమిరిశెట్టి శ్రీనివాస్,సాబీర్ పాషా,మోదుంపల్లి సాగర్,ఈదునూరి జైపాల్,పూరెల్ల శ్రావణ్ గౌడ్,జాపతి సంజీవ్,అడిచర్ల రమేష్,సురేష్ తోపాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన చిన్నారులకు ప్రత్యేక అభినందనలు

### అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి,జనవరి 26(జనంసాక్షి) :** సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులను అదనపు కలెక్టర్ డి.వేణు ప్రత్యేకంగా అభినందించారు.ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులు నిర్వహించిన ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని, ఈ ప్రదర్శనల కోసం కృషి చేసిన ప్రతి చిన్నారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.సాంస్కృతిక సారధి కళాకారుల సైతం జైసభక్తి గేయాలను పాడే వీక్షకులలో ఉత్సాహం నింపారని అదనపు కలెక్టర్ అభినందించారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, గట్టెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దకాల్వల నోబల్ స్కూల్ విద్యార్థినులు దేశ భక్తి గేయాల మీద చేసిన ప్రదర్శనలు వీక్షకులను కట్టి పడేసాయి. హమ్ ఇండియా వాలే గేయం పై పెద్దపల్లి మహాత్మా జ్యోతి భా పూలె గురుకుల విద్యార్థినులు, రంగీలా గేయం పై పెద్దపల్లి గీతాంజలి పాఠశాల విద్యార్థినులు, ఇదే మన భారతం గేయం పై పెద్దపల్లి గాయత్రి స్కూల్ విద్యార్థినులు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆసాంతం దేశ భక్తి గేయాలను పాడుతూ వీక్షకుల లో ఎప్పటికప్పుడు జోష్ నింపారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు, సాంస్కృతిక సారధి కళాకారులకు అదనప కలెక్టర్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

### తాజా మాజీ సర్పంచ్ కుటుబాన్ని పరామర్శించిన వీర్ల వేంకటేశ్వరరావు

**గంగాధర.జనంసాక్షి:** మండలంలోని కాసారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ వేముల దామోదర్ తండ్రి వేముల నర్సింగం గత నాలుగు రోజుల క్రితం మృతి చెందగా ఆదివారం అతని కుటుంబాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామడుగు మండలం సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు నర్సింగం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్ రావు.బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు.మాజీ జెడ్పిటిసి ఆకుల శ్రీలత మధుసూదన్.సింగిల్ విండో డైరెక్టర్ బెజ్జంకి కళ్యాణ్.నాయకులు వడ్లూరి ఆదిమల్లు. గడ్డం స్వామి.విలాసాగరం గంగయ్య.గంగాధర సంపత్.ఇరుకురాల రవి.మామిడిపల్లి అఖిల్. తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ప్రభుత్వ పథకాలు వర్తించేలా చూస్తాం

◆ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ◆ చిట్యాలపల్లిలో నాలుగు ప్రభుత్వ పథకాల అమలు ప్రారంభం




**కరీంనగర్ బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి) :**అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం చొప్పదండి మండలం చిట్యాల పల్లిలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఎన్నడూ లేని విధంగా ఒకేసారి నాలుగు పథకాలను ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. పది సంవత్సరాలుగా రేషన్ కార్డులకు నోచుకోని వారందరికీ కార్డులు అందజేస్తున్నామని తెలిపారు. చిట్యాలపల్లి గ్రామంలో 469 మందికి రైతు భరోసా ఇస్తున్నామని, 25 కుటుంబాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపికయ్యాయని తెలిపారు. 69 కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు వచ్చాయని అన్నారు. 171 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, అధికారులు వాటిని పరిశీలించి మంజూరు చేస్తారని తెలిపారు. జాబితాలో ఎవరు పేరు లేకున్నా మళ్లీ దరఖాస్తు ఇవ్వాలని, అర్హులైన అందరికీ న్యాయం చేస్తానని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కే వంట గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. చివరి అర్హుల వరకు నాలుగు పథకాలు కూడా చేరుతాయని అన్నారు. అనంతరం నాలుగు ప్రభుత్వ పథకాలకు ఎంపికైన వారికి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మండల ప్రత్యేక అధికారి వై. తిరుపతిరావు, తహసిల్దార్ నవీన్ కుమా ర్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఏపీఓ లక్ష్మి, ఎంపీఓ వంశీకృష్ణ, పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు

◆ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ◆ సీఎం సందేశాన్ని వీక్షించిన ఎమ్మెల్యే, గ్రామస్తులు








**బోధన్, జనవరి 26 (జనంసాక్షి) :** పార్టీలకు అతీతంగా పరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం బోధన్ మండలం లంగ్డాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రజల మీద ఎనలేని భారం మోపిందని దాంతో ప్రస్తుతం వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు సంక్షేమ పథకాలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా నేడు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా రానున్న ఎన్నికలలో నిజాయితీగల అభ్యర్థులను ఎన్నుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, గ్రంధాలయ చైర్మన్ రాజిరెడ్డి, గడుగు గంగాధర్, రత్నాకర్, నుడా చైర్మన్ కేశ వేణు, బిల్ల రామ్మోహన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, గ్రామ ప్రత్యేక అధికారి కృష్ణవేణి, బోధన్ ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో మధుకర్, గ్రామ కార్యదర్శి ప్రవీణ్, భూలక్ష్మి క్యాంపు గ్రామ కార్యదర్శి మహేందర్, తహశీల్దార్ విఠల్, అర్ ఐ వరుణ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వీక్షించారు. అనంతరం లబ్ధిదారులకు పథకాలను అందించారు.

# గునుకులపల్లె గ్రామానికి ప్రభుత్వ పథకాలు

◆ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ◆ అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ ప్రఫుల్ దేశాయ్




**చిగురుమామిడి, జనవరి 26(జనంసాక్షి) :**పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. చిగురుమామిడి మండలం గునుకులపల్లెలో ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం జరిగింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకావాల్సి ఉండగా, చివరి నిమిషంలో ఆయన రాకపోవడంతో అధికారులు ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. గ్రామంలోని 24 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. వితంతులు, భూమిలేని నిరుపేదలు, కూలీలకు ముఖ్యంగా ఈ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.స్లాబ్ ఇళ్లలో కిరాయికి ఉంటున్నవారికి కూడా ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తిస్తుందన్నారు. అర్హులైన వారు పథకాల కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేయాలని సూచించారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ.గునుకులపల్లెను మోడల్ విలేజ్‌గా ఎంపిక చేయడం గ్రామస్తులు అదృష్టంగా భావించాలని.. గ్రామస్తులు సహకరించుకుని, పథకాల ఫలాలను పొందాలన్నారు.వేసవి కాలంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందనితెలిపారు.అనంతరంహుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..వ్యవసాయ అవసరాల కోసం గ్రామస్థులు ట్రాక్టర్లు కలిగి ఉన్నప్పటికీ, ట్రాక్టర్ ఉన్నవారికీ రేషన్ కార్డులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని అలాగే నూతన గ్రామ పంచాయితీగా ఏర్పడిన గునుకులపల్లెకు ఇప్పటివరకు పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు కేటాయించబడలేదన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని కోరారు.గ్రామస్తుల సమస్యలపై స్పందించిన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మీరు చెప్పిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లాంచింగ్ గ్రామంగా గునుకుల పల్లెను ఎంపిక చేసిన సందర్భంగా గ్రామస్తులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన ఎంపీడీవో బాస మధుసూదన్ తో పాటు ఆర్డీవో కే మహేశ్వర్, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాలరావు, తహసీల్దారు ముద్దసాని రమేష్, మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ధర్మకర్తను సన్మానించిన పూర్వ విద్యార్థులు



**చిగురుమామిడి, జనవరి 26(జనంసాక్షి) :**ప్రసిద్ధిగాంచిన సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తగా ఇటీవల నియమింపబడిన వివేకానంద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, చిగురుమామిడి మాజీ ఉప సర్పంచ్ పూల లచ్చిరెడ్డిని పాఠశాల పూర్వ విద్యార్థి, మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పెనుకుల తిరుపతి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, పోటు మల్లారెడ్డి, బెజ్జంకి అంజయ్య, బెజ్జంకి రాంబాబు, పొలు శ్రీనివాస్, గుడుగుల ఆంజనేయులు, కవ్వంపెల్లి సంజీవ్, బాలకృష్ణ చారి, జిల్లెల్ల రమేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వారసంత మార్పు కొరకు ఎమ్మార్వోకు వినతి బిఆర్ఎస్



**ముస్తాబాద్, జనవరి 26(జనంసాక్షి)** :ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆదివారం నిర్వహించే వారసంతను మార్పు కొరకు తాసిల్దార్ కు వినతి అందజేశారు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు మాట్లాడుతూ ముస్తాబాద్ పట్టణంలో ఇంతకుముందు మేజర్ గ్రామ పంచాయతీ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది ఇప్పుడు దానిని పోతుల రోడ్డుకు మార్చడం వలన పట్టణ ప్రజలకు పోతుగల్ ప్రజలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఇంతకుముందు నిర్వహించిన స్థలంలో నిర్వహించాలని కోరారు. ఆవారసంత నిర్వహించిన రోజున పోలీసులను ఏర్పాటు చేసి ట్రాఫిక్కు అంతరాయం కలవకుండా చూసినటువంటి బాధ్యత పోలీసుల గాని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ఎండి సర్వర్ పాషా, మాజీ సర్పంచి నల్ల నరసయ్య,గా గాండ్ల సుమతి, శీలం జనాభా, కాంచెం మం జుల, ఎండి అన్వర్, శీలం స్వామి మేంగని మనోహర్, చెవుల మల్లేష్ యాదవ్, ముక్క మల్ల య్య, కోడి రాజు, తాళ్ల రాజు, మండల అభివృద్ధి అధికారి బి బీరయ్య. భూమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## జైతాపూర్‌లో సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే







**ఎడపల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు సంక్షేమ పథకాలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా నేడు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా రానున్న ఎన్నికలలో నిజాయితీగల అభ్యర్థులను ఎన్నుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ చౌదరి, మాజీ ఎంపీటీసీ సూరి బాబుతో పాటు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**జమ్మికుంట, జనవరి 26 (జనంసాక్షి):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలలో అలాగే మండలంలోని గ్రామపంచాయతీలలో ఆదివారం76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలో తాసిల్దార్ గట్ల రమేష్ బాబు, పోలీస్ స్టేషన్‌లో పట్టణ సీఐ వరంగంటి రవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, జమ్మికుంట పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ అయాజ్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి ఆర్.మల్లేశం, ఎస్ టి ఓ కార్యాలయంలో ఎస్ టి ఓ సుమన్, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో ఖాదర్ హుస్సేన్, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ. మాధవి లత, అలాగే గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జెండా ఎగరవేసి మహనీయులకు నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి విద్యార్థులకు పెన్నులు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం మహనీయులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ. శంకర్, కౌన్సిలర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**నిజాంసాగర్, జనవరి 26 (జనంసాక్షి) :**రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. ఆదివారం నాడు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి విడుదల చేసిన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయడం పై నిజంసాగర్ మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ ఈ పథకాలను అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నాలుగు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ నాలుగు పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, పిట్లం ఏఎంసి చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే




**పెద్ద కొడప్గల్ జనవరి 26 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని చిన్న తక్కడ్పల్లి గ్రామంలో ఆదివారం జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంతరావు నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందని, అందులో భాగంగా నేడు నాలుగు పథకాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్, తహశీల్దార్ దశరథ్, ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో కొత్తపేట అంగన్వాడీ టీచర్ మృతి

**బోయిన్‌పల్లి జనవరి 26 (జనంసాక్షి) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొత్తపేట గ్రామంలో మానల మరియమ్మ అంగన్వాడీ టీచర్ అనారోగ్యంతో మృతి చెందారు. మరియమ్మ భౌతిక కాయానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అంగన్వాడీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగంటిశ్యామల,పద్మ, సూర్య, చంద్రకళ, వజ్రమ్మ, లక్ష్మిబాయి,వసంత,అరుంధతి,విజయ, లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు నివాళులు అర్పించారు.



## ఘనంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలను మంథని పట్టణంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ప్రభుత్వ హాస్పిటల్లో పేషంట్ లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సునీల్ రెడ్డి నాయకత్వంలో మంథని ప్రాంతంలో బీజేపీ మరింత బలపడుతుందని, ప్రజ సమస్యలో నిరంతరం అలుపెరుగనిపోరాటం చేస్తున్న సునీల్ రెడ్డి గారికి దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, ప్రజల ఆశీస్సులతో రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం ఉన్నత ఉద్యోగం వదిలి,ప్రజ సేవ చేస్తున్న సునీల్ రెడ్డి గారికి ఎల్లప్పుడూ బాసటగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలల అధ్యక్షులు, విరబోయిన రాజేందర్,సబ్బానీ సంతోష్, పూర్ణ చందర్, బండం శ్రీకాంత్, జనగామ ప్రభాకర్, పాగే రంజిత్, రాంశెట్టి మనోజ్, సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్, బాగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేష్, పోతరవేణి క్రాంతి, పెయ్యాల కుమార్, తోట మధుకర్ , పూసల రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**మంథని, (జనంసాక్షి) :** ఎందరో అక్షర యోధులను సమాజానికి అందించి, సామాజిక అసమానతలపై అక్షర సమరాన్ని పూరించిన మంథని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎస్ఎల్బీ గార్డెన్ లో జరిగిన ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశంలో అధ్యక్షులుగా వరుసగా 4వ సారి అంకరి కుమార్, వరుసగా 2వ సారి ప్రధాన కార్యదర్శిగా పోతరాజు సమ్మయ్య, వరుసగా 2వసారి కోశాధికారిగా తగరం రాజు, ఉపాధ్యక్షుడి బర్ల సంపత్, సహాయ కార్యదర్శిగా గంధం అంజి బాబులను సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, అంకరి ప్రకాశ్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొమురోజు చంద్రమోహన్, మెత్కూరి శ్రీనివాస్, లక్కాకుల నాగరాజు, పెండ్యాల రాం కుమార్, కంది కృష్ణారెడ్డి, బాసాని సాగర్, వొజ్జల శ్రీనివాస్, దొరగొర్ల రవి, కాసారపు రవి, చిలువేరి మహేందర్, మాటేటి కుమార్, లింగాల సురేష్, బండారి సమ్మయ్యలు పాల్గొన్నారు.

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శ్రీను బాబు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్ దగ్గరలో గల కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలకు పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శివ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అను బంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరవేస్తాం

◆ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావులి



**నాగిరెడ్డిపేట,జనవరి 26 (జనంసాక్షి) :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఆహార భద్రత రేషన్ కార్డులను నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆచ్చాయపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆదివారం ప్రారంభించారు.రైతు భరోసా 105,ఆత్మీయ భరోసా 03,ఇందిరమ్మ ఇండ్లు 148,కొత్త రేషన్ కార్డులు 22 పథకాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మదన్మోహన్రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్రావు మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా మన కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వంగా విరజిల్లుతుందని హర్షించారు.సంక్షేమ పథకాలలో పేర్లు లేనివారు ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరవేస్తామని హామీ ఇచ్చారు.మండలంలోని పైలట్ ప్రాజెక్టుగా అచ్చయపల్లి గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని అన్ని గ్రామాలకు సంక్షేమ పథకాలను త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మన్నే ప్రభాకర్,ఏడిఏ రత్నం,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీవో ప్రభాకర్ చారి,ఏవో సాయికిరణ్,ఆర్ఐ మహమ్మద్,ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామ్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి,వాసు రెడ్డి,జీవరత్నం,వివిధ అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బోయిన్ పల్లి జనవరి 26 (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ కార్యాలయంలో పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.బోయినపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నారాయణరెడ్డి, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై పృథ్వీధర్ గౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయశీల ,గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ అధికారి ఎంపీడీవో జయశీల జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు, సెస్ కార్యాలయం లో సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ జాతీయ జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు బిజెపి మండల అధ్యక్షులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఏఎంసి కార్యాలయంలో చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. శాతవాన యజవాజన సంఘం ఆధ్వర్యంలో నల్గొండ అనిల్ కుమార్ గౌడ్,అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జెండా ఆవిష్కరించి జండా వందనం చేశారు . పాఠశాల విద్యార్థిని విద్యార్థులు దేశ స్వతంత్ర సమరయోధులు మహనీయుల వేషధారణ పలువురిని ఆకట్టుకునేలా కనువిందు చేశారు ప్రధాన కూడలిలో దేశభక్తి గీతాలతో నృత్యాలు చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. గణతంత్ర వేడుకల్లో ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ కుల సంఘాల సభ్యులు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అడవి సోమన్ పల్లిలో నాలుగు స్కీముల లాంచింగ్

◆ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని అడవి సోమనపల్లి గ్రామ పంచాయతీలో ప్రజా పాలనలో భాగంగా నాలుగు పథకాలను మంథని మండల ప్రత్యేక అధికారి ఆదిరెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. ఇందులో అర్హులైన లబ్ధిదారులకు నాలుగు పథకాల కింద ప్రొసీడింగ్స్ అందజేశారు. ఇందిరమ్మ ఇండ్లు 272,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 49, రేషన్ కార్డ్స్67, రైతు భరోసా 435 మందికి ప్రొసీడింగ్ కాపీలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, శశి భూషణ్ కాచే ఎంపీడీవో శశికళ ,ఎమ్మార్వో, గ్రామ ప్రత్యేక అధికారి జాఫర్, ఏడిఏ, ఏవో ,ఏఈఓ ,డిప్యూటీ తాసిల్దార్,ఎంపీఓ,ఏపీఓ,జె ఈ, టిఏ ,పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర సహాయకులు, గ్రామపంచాయతీ పరిధిలో గల గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ ఆడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జాతీయ జెండా ఎగురవేసి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

**కరీంనగర్ బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి) :**

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ముస్తాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :**ముస్తాబాద్ మండల కేంద్రంతో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, వివిధ గ్రామాలలో ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ సెక్రెటరీలు తాసిల్దార్ ,మండల అభివృద్ధి , సెస్ కార్యాలయం స్థానిక పోలీస్ స్టేషన్, పోతుగల్ సింగిల్ విండో, ముస్తాబాద్ సింగిల్ విండో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, బిఆర్ఎస్ పార్టీ, బిజెపి, ప్రెస్ క్లబ్, వివిధ కుల సంఘాల నాయకులు విద్యార్థుల విన్యాసాల మధ్య మూడు రంగుల జెండాలను ఎగురవేసిన ప్రభుత్వ అధికారులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సేవ పథకం ఎంపికైన రాయికల్ ఏఎస్ఐ



**రాయికల్, జనవరి 26(జనంసాక్షి):** రాయికల్ మండలంలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ దేవేందర్ నాయక్‌కి 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎస్పీ , ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ చేతుల మీదుగా అతి ఉత్కృష్ట్ సేవా పదక్ పథకం అందజేశారు.

## ఉత్తమ సేవ పథకం అందుకున్న ఆర్డీవో



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 26 (జనంసాక్షి) :** 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వేములవాడ ఆర్డిఓగా విధులు నిర్వహిస్తున్న రాజేశ్వర్ కు ఉత్తమ సేవా పథకం అవార్డును జిల్లా కలెక్టర్ ఆదివారము కలెక్టర్ కార్యాలయం సముదాయంలో అందజేశారు. వేములవాడ ఆర్డిఓకు ప్రశంసా పత్రం రావడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన అభినందించారు.

# ఆందోళన చెందకండి

- అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయి
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ వొడితల ప్రణవ్
- ధర్మరాజుపల్లి లో నాలుగు సంక్షేమ పథకాలను పర్చవల్ విధానంలో ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



**హుజురాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :**ప్రజల ఆకాంక్షలను,కళలను నెరవేర్చే నాలుగు పథకాలకు ఆదివారం అంకురార్పణ చేయడం శుభ సూచకమని, ఇంత వరకు చరిత్రలో ఏ రాజకీయ పార్టీ,ప్రభుత్వం నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ లాంటి పథకాలను ప్రారంభించిన దాఖలాలు లేవని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని ధర్మరాజుపల్లెలో నాలుగు పథకాలకు సంబంధించిన ప్రారంభ కార్యక్రమంలో



ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు పథకాలు ప్రతి ఒక్కరికి అందజేస్తామని దీనిపై ప్రజలకు ఎవరికి ఆందోళన అవసరం లేదని,అర్హులైన ప్రతి లబ్ధిదారినీకి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఒకే రోజు నాలుగు ప్రజలకు ఉపయోగపడే పథకాలు ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి హుజురాబాద్ ప్రజల పక్షాన కృత్ఞతలు తెలియజేశారు. ఇదే విధంగా మార్చ్ 31 తారీఖు లోపు అన్ని గ్రామాల లబ్దిదారులకు పట్టాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోధన్‌లో 101 ఎత్తు అడుగులో రెపరెపలాడిన జాతీయ జండా

- ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- జన సంద్రోహంతో నిండిన బోధన్ పట్టణం
- ఏక చక్ర సేవా సమితి కృషి అభినందనీయం

**బోధన్, జనవరి 26 (జనంసాక్షి) :** బోధన్ పట్టణంలో మరో చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. జాతీయవాదాన్ని, దేశ భక్తిని భావితరాలకు, యువతీయువకులకు చాటడంతో పాటు బోధన్ పట్టణం చరిత్రలో నిలిచిపోయేవిధంగా బోధన్ ఏకచక్ర సేవా సమితి అధ్యక్షులు అంకు మహేష్, కమిటీ సభ్యులు చేసిన కృషి ఫలించినట్లయింది. ఈ మేరకు ఆదివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా 101 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతీ ఒక్కరిని ఆకట్టుకుంది. జండా ఆవిష్కరణ ఘట్టాన్ని వీక్షించేందుకు బోధన్ పట్టణంతో పాటు దూర ప్రాంతాలనుండి నుండి ఎంతో మంది తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్య దాము, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రత్నాకర్, బిల్ల రామ్మోహన్, నుడా చైర్మన్ కేశ





వేణు, గడువు గంగాధర్, పట్వారి గంగాధర్ రావు, బోధన్ ఏక చక్ర సేవాసమితి అధ్యక్షులు అంకు మహేష్, సభ్యులు, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం ప్రతినిధులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, బిజెపి నాయకులు, బోధన్ పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బోధన్ ఎసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, రూరల్ సిఐ విజయ్ బాబు, రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డిలు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.





## జిల్లా వ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది జనవరి 26 (జనంసాక్షి) :**జిల్లా వ్యాప్తంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు రెపరెపలాడింది వేములవాడ రాజన్న ఆలయంలో ఈవో వినోద్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. డిఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ శేషాద్రి రెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ రాజేశ్వర్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అన్వేష్, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మహేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మల్లోత్ర, భాజపా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, ప్రెస్ క్లబ్ ఐజేయు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మణ్, సెస్ కార్యాలయంలో సెస్ ఏఈ సిద్ధార్థ, పలు కుల సంఘాల నాయకులు, యువకుల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల చిన్నారుల వేషధారణ పలువురిని ఆకట్టుకుంది.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- రెపరెపలాడిన జాతీయ జెండా
- ఆకట్టుకున్న చిన్నారుల వేషాధారణలు, ప్రదర్శనలు

**హుజూరాబాద్, జనవరి 26 (జనంసాక్షి) :**గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం హుజూరాబాద్ నియోజకవర్గ ంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. హుజూరాబాద్లో ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాలలో, ప్రజా, కార్మిక, కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ కోర్టు భవన సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, న్యాయమూర్తులు అలేఖ్య, స్వాతి, ఆర్డీవో కార్యా లయంలో ఆర్డీవో రమేష్బాబు, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్ జీ, ఎంవీఐ కార్యాలయంలో ఎంవీఐ కంచి వేణు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సల్వాది సమ్మయ్య, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు కె. కనకయ్య, ఏడీఏ కార్యాలయంలో ఏడిఏ సునీత, సీడీపీవో కార్యాలయంలో సీడీపీవో సుగుణ, పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ గుర్రం తిరుమల్ గౌడ్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ కార్యాలయంలో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్వో డాక్టర్ చందు, ఏరియా సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్టీసీ డిపోలో డీఎం రవీంద్రనాథ్, కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ లు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తూ జనగణమన జాతీయ గీతాన్ని ఆలకించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులు, చిన్నారులు జాతీయ నాయకుల వేషాధారణలో ఆకట్టుకున్నారు. వీధుల గుండా ర్యాలీ ప్రదర్శనలు చేశారు. గణతంత్ర వేడుకల్లో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకోగా దేశభక్తి ఉప్పొంగింది.









## పంచకట్టులో మెరిసిన రెవెన్యూ సిబ్బంది



**పిట్లం, జనవరి 26 (జనంసాక్షి) :** మండల తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది గణతంత్ర దినోత్సవం సందర్భంగా పంచకట్టుకొని చూపరులను ఆశ్చర్యపరిచారు.సంస్కృతి ఉట్టి పడేలా పంచకట్టుకొని గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఖ్యాతిని,సంస్కృతి, సాంప్రదాయాలు గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వేణుగోపాల్,నాయబ్ తహసిల్దార్ సత్యనారాయణ, గిర్దావర్ శీతల్,సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, జనవరి 26 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఆదివారం రోజు గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిగాయి. కరీంనగర్ లోని పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గాడ్స్ వద్ద కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, కమీషనరేట్ పరిపాలన కార్యాలయం (సిపిఓ) వద్ద అడిషనల్ డిసిపి ఏ లక్ష్మీనారాయణ లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో కమీషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసీల్దార్‌గా దూలం మంజుల

- కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం




**సైదాపూర్, జనవరి 26 (జనంసాక్షి) :** తాసిల్దార్ దూలం మంజుల ఉత్తమ తహసిల్దారుగా ఎంపికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఆమె కలెక్టర్ పమేల సత్పతి చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు. ఉత్తమ తహసిల్దార్ గా ఎంపికైన దూలం మంజులను మండలంలోని వివిధ విభాగాల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందించిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 26 (జనం సాక్షి)**
కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న .రైతు భరోసా. ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా. ఇందిరమ్మ ఇండ్లు .కొత్త రేషన్ కార్డులు. నాలుగు పథకాలు ఆరంభించి లబ్ధిదారులకు చెక్కులు మరియు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు అందజేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జాయింట్ కలెక్టర్ విక్టర్ మరియు అధికారులు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పథకాలు అందజేస్తున్నాం కామారెడ్డి నియోజకవర్గంలో మొట్టమొదటిగా కామారెడ్డి మండలం గూడెం గ్రామం నుండి లబ్ధిదారులకు అభివృద్ధి పథకాలను అందజేస్తున్నామన్నారు. ఆదివారం గూడెం గ్రామంలో 178 ఇంద్రమ్మ ఇండ్ల మంజూరు పథకాలను లబ్ధిదారులకు అందజేశారు.రైతు భరోసా 546 లబ్ధిదారులకు 1124 ఎకరాలకు 67 లక్షల 45వేలు, 606 రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా 8 మంది లబ్ధిదారులకు 12000 చొప్పున ఇవ్వడం జరిగింది.36 మందికి కొత్త రేషన్ కార్డులు అందజేయడం జరిగింది. అలాగే 61 మంది రేషన్ కార్డులకు గ్రామ సభలో అర్హులుగా గుర్తించడం జరిగింది. వారికి అర్హత పత్రాలు అందజేశారు.ఇవే కాకుండా మీ సేవలో ప్రజా పాలనలో 98 మంది కొత్త రేషన్ కార్డుల గురించి వినతి పత్రాలు అందజేశారు. దానిపై విచారణ జరిపించి అర్హులైన వారికి కూడా అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మాట తప్పదు, మడమతిప్పదన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసి మళ్ళీ ఇప్పుడు పేదలకు పథకాలు అందిస్తుంటే వారి కడుపు మండిపోయి విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం ఏర్పడ్డది మాటలతో కాకుండా పేదలకు అభివృద్ధి పథకాలతో. ఆదుకుంటున్నామన్నారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానాల కంటే ఇంకా ఎక్కువగానే అమలు చేస్తున్నామన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే ప్రతిపక్షాలకు ఓటుతో బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రొంపికుంటలో లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత



**మంథని, జనవరి 26 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామాన్ని నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి పైలెట్ ప్రాజెక్ట్ ఎంపిక చేసిన అధికారులు ఆదివారం గ్రామ పంచాయతి కార్యాలయం ముందు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం కోసం మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు. మొదటగా ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించిన అనంతరం సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. రైతు భరోసా మినహా.. కొత్త రేషన్ కార్డులు - 10 మందికి, రెండోవ సంక్షేమ పథకంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా - 10 మందికి. ఇందిరమ్మ ఇండ్లు - 10 మందికి చొప్పున మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కొత్త పట్టా పాసు పుస్తకాలు 2025 జనవరి 1 వరకు పొంది ఉన్న వారు రైతు భరోసా కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లలిత, తహసీల్దార్ వాసంతి, మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ఎంపీవో భాస్కర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఉత్తమ ఉద్యోగులు,సిబ్బందికి ప్రశంస పత్రాల అందజేత



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 26 (జనంసాక్షి) :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్యాంప్ కార్యాలయం,కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి పనులు, వివిధ పథకాల సందేశాన్ని కలెక్టర్ వివరించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అందజేసి వారిని అభినందించారు.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

### ప్రతిష్టాత్మక పథకాలపై సీఎం వివరణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు.

# సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26 (జనంసాక్షి) :** ప్రభుత్వ విద్యా సంస్థల్లోని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి ప్రతిభను ప్రదర్శించారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక కళాభారతిలో అధికారికంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థులు దేశభక్తికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారని, విద్యార్థుల ప్రతిభను చాటారని తెలిపారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల విద్యార్థిని శాస్త్రీయ నృత్య ప్రదర్శన అద్భుతంగా ప్రదర్శించింది. పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెడ్డిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాన్సువాడ గిరిజన ఆశ్రమ పాఠశాల, మహాత్మా జ్యోతిబా పూలే బి.సి.సంక్షేమ పాఠశాల జంగంపల్లి, కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన, కామారెడ్డి సమీకృత బాలికల సంక్షేమ వసతి గృహ సమాదాయం విద్యార్థులచే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే తెలంగాణ సాంస్కృతిక కళాకారులు పాటల రూపంలో దేశభక్తి అద్భుతంగా వివరించారు. అనంతరం ఆయా టీమ్ లకు కలెక్టర్ మెమెంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ తాజా మాజీ ఛైర్ పర్సన్ ఇందు ప్రియ, జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నాగిరెడ్డిపేట, జనవరి 26 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని ఎంపీడీవో,ఎమ్మార్వో,ఐకెపి కార్యాలయాల వద్ద ఎంపీడీవో ప్రభాకర్ చారి,ఎమ్మార్వో శ్రీనివాస్,ఏపిఎం జగదీష్,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై మల్లారెడ్డి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,పశు వైద్య కేంద్రాల వద్ద సృజన్ కుమార్, రవికుమార్ మరియు తాండూర్, మాల్తుమ్మెద సొసైటీ కేంద్రాల వద్ద సొసైటీ చైర్మన్లు ఆకిడి గంగారెడ్డి, దుండిగల్ నర్సింలు 76వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే గ్రామాలలోని పంచాయతీ, ప్రభుత్వ పాఠశాలలో వద్ద కార్యదర్శులు ఉపాధ్యాయులు జెండాను ఎగరవేశారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నాగిరెడ్డిపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలో విద్యార్థులు దేశభక్తిని ఉట్టిపడే విధంగా నృత్యాలు గీతాలు అలపించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కామారెడ్డి కవికి సన్మానం


ప్రశంసాపత్రం
"ధనుర్మాస కవితోత్సవం:2024-25"
లో పాల్గొని ఉత్తమ రచనలు చేసినందుకు
శ్రీ /శ్రీమతి. ఉమా శేషారావు వైద్య గారి
ప్రశంసాపూర్వక అభినందనలు.
నిర్వహణ&సమీక్షణ: 14-01-2025
దాసరి చంద్రమౌళి -వరలక్ష్మి యనమండ్ర
డియస్వీ మహాలక్ష్మి -విజయలక్ష్మి దొంతరాజు
కుందారపు గురుమూర్తి -పొర్ల వేణుగోపాలరావు
ముక్కా సత్యనారాయణ -కె గీతా శైలజ
విటిఆర్ మోహన్ రావు-టిఆర్ కె కామేశ్వరరావు
కె గీతాశైలజ-డా.నాయకంటి నరసింహశర్మ
డాక్టర్ అడిగొప్పుల సదయ
వ్యవస్థాపక అధ్యక్షుడు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26 (జనంసాక్షి) :** మహతీ సాహితీ కవి సంగమమం కరీంనగర్ వారు ధనుర్మాసం సందర్భంగా ధనుర్మసా కవితోత్సవం 2024-2025 సందర్భంగా కవితా పోటీలు నిర్వహించారు. దానిలో కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలం లింగాపూర్ కు చెందిన ఉమాశేషారావు వైద్య 30 ఉత్తమ కవితలు రాసినందులకు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడిగొప్పుల సైదయ్య మరియు సమీక్ష మరియు నిర్వాహకుల బృందం కవిని అభినందిస్తూ ప్రత్యేక ప్రశంసా పత్రము అందించారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత




**నాగిరెడ్డిపేట, జనవరి 26 (జనంసాక్షి) :** మండలంలోని పోచారం ఎంపీ యుఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు గ్రామ మాజీ సర్పంచ్ విజిత శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ విజిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు ఆట పోటీలు పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించారు. ఆట పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు. అలాగే నాగిరెడ్డిపేట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయగౌడ్ వారి తండ్రి కీర్తిశేషులు లింగగౌడ్ జ్ఞాపకార్ధకంగా గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో 50 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 26 (జనంసాక్షి) :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం మరియు క్యాంపు ఆఫీసు నందు జిల్లా ఎస్పి సింధు శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందికి, జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో వివిధ శాఖలలో పనిచేస్తూ ఇష్ట సేవలు అందించిన పోలీసులకు పత్రాలు అందజేశారు.

# పలు కార్యాలయాల్లో జండా ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 26 (జనంసాక్షి) :** జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జండా ఆవిష్కరించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి అనంతరం జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి బీజేపి జిల్లా కార్యాలయంలో జాతీయ జండా ఆవిష్కరించిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయం అభివృద్ధికి కృషి

- తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 26 (జనం సాక్షి) :** కామారెడ్డి పట్టణంలోని 14వ వార్డు పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో గల శ్రీ అభయ అంజనేయ స్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అభయ అంజనేయ స్వామి ఆలయంలో బోర్ మోటారు ను మున్సిపల్ చైర్ పర్సన్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్లు, చాట్ల వంశీ కృష్ణ, ఆలయ కమిటీ ప్రతినిధులు భూపతి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మినారాయణ, లింగం, నర్సింలు, కృష్ణ హరి, పండరి, కాకతీయ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.